క్లుప్తంగా

ముగిసిన నామినేషన్ల పర్వం

- ఒక నామినేషన్ ఉపసంహరణ
- పాయకరావుపేట బరిలో 9 మంది

నక్కపల్లి : పాయకరావుపేట ఎస్సీ రిజర్వ్‌డ్ అసెంబ్లీ స్థానానికి నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 9మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వైఎస్సార్‌సీపీ తరఫున కంబాల జోగులు, టీడీపీ తరఫున వంగలపూడి అనిత, కాంగ్రెస్ తరఫున డాక్టర్ బోని తాతారావు, బహుజన సమాజ్ పార్టీ తరఫున కాకర నరసింహారావు, దళిత బహుజన పార్టీ తరఫున వడ్లమాని కృష్ణస్వరూప్, జైభారత్ నేషనల్‌పార్టీ తరఫున దూలపల్లి నాగేశ్వరరావు, ప్రబుద్ధ రిపబ్లిక్ పార్టీ తరఫున పరవాడ రామకృష్ణ, స్వతంత్ర అభ్యర్థులుగా బుర్తి ఏసియ్య, శెట్టిబత్తుల ధర్మరాజు బరిలో నిలిచారని ఆర్వో గీతాంజలి తెలిపారు. ఈ స్థానానికి మొత్తం 11 మంది నామినేషన్లు దాఖలు చేయగా వైఎస్సార్‌సీపీ తరఫున డమ్మీగా కంబాల సందీప్ వేసిన నామినేషన్ తిరస్కరించారు. అలాగే ఇండిపెండెంట్‌గా కాంగ్రెస్ రెబల్‌గా నామినేషన్ వేసిన మారుతి నారాయణ చక్రవర్తి సోమవారం తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ఇక 9 మంది పోటీలో ఉన్నారు.

నేడు మండలంలో ఎమ్మెల్యే గణేష్ ఎన్నికల ప్రచారం


గొలుగొండ : మండలంలో మంగళవారం సాయంత్రం కొత్తమల్లంపేట, అమ్మపేట, గొలుగొండ, చిన్నయ్యపాలెం, జోగుంపేట, సాలికమల్లవరం, పప్పుశెట్టిపాలెం తదితర పంచాయతీల్లో నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని మండల వైఎస్సార్‌సీపీ పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రచార కార్యక్రమానికి పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు.

వైఎస్సార్‌సీపీకే మళ్లీ పట్టం కట్టండి


రామన్నపాలెంలో ప్రచారం చేస్తున్న కళావతి

మాకవరపాలెం : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన జగనన్నను మరలా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకోవాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ సతీమణి కళావతి కోరారు. రామన్నపాలెంలో సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ తుల్లు రాజారావు, సర్పంచ్ మాకిరెడ్డి అయ్యప్పతో కలసి ఇంటింటికి వెళ్లిన ఆమెకు స్థానిక మహిళలు హారతులతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆమె పార్టీ గుర్తులతో కూడిన పత్రాలను ఓటర్లకు పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నర్సీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్‌కు మరొక్కసారి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. అలాగే అనకాపల్లి ఎంపీ అభ్యర్థి అయిన బూడి ముత్యాలనాయుడుకు కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు పెట్ల సత్యవేణి, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రమణ, జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ భద్రాచలం, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షుడు జె.కె.రాజు పాల్గొన్నారు.

టీడీపీ ఎన్నికల ప్రచారంలో డీలర్


టీడీపీ ప్రచారంలో కమలం గుర్తు చూపుతున్న డీలర్ ఈశ్వరమ్మ (ఎడమ నుంచి రెండు)

నర్సీపట్నం : టీడీపీ ఎన్నికల ప్రచారంలో మున్సిపాలిటీలోని కాపు వీధి 4వ నంబరు రేషన్ షాపు డీలర్ ఇటంశెట్టి ఈశ్వరమ్మ పాల్గొన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి, కోడళ్లతో కలిసి మున్సిపాలిటీ 9వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. పద్మావతి కలిసి కమలం గుర్తు పట్టుకుని డీలర్ ఈశ్వరమ్మ టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. డీలర్ ఈశ్వరమ్మ ఎన్నికల కమిషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ టీడీపీ, బీజేపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. డీలర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మంగళవారం ఫిర్యాదు చేస్తామని వైఎస్సార్‌సీపీ నాయకుడు కిల్లాడ శ్రీనువాసరావు తెలిపారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
7331100207, 7997958344
సాక్షి

రాజకీయ చింతలో అయ్యన్న...

- ఐదేళ్లుగా ప్రజలతోనే ఎమ్మెల్యే గణేష్
- సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ
- ప్రజలకు దూరమైన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు
- ఉనికి కోసం, ఇమేజ్ కోసం పాట్లు

గడప గడపలో గణేష్‌కు మన్నన

నియోజకవర్గం: నర్సీపట్నం

మండలాలు:	నర్సీపట్నం, నాతవరం మాకవరపాలెం, గొలుగొండ
గ్రామ పంచాయతీలు:	101
గ్రామాలు:	264
గ్రామ సచివాలయాలు:	78

వైఎస్సార్‌సీపీ చేపట్టిన కార్యక్రమం:

గడప గడపకు మన ప్రభుత్వం
సందర్శించిన గ్రామాలు : 198
మమేకమైన గడపలు : 56,189
సచివాలయాల పరిధిలో కేటాయించిన నిధులు: రూ.11.22 కోట్లు

గడచిన ఐదేళ్లలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలకు మరింత చేరువయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ×గడప గడపకు మన ప్రభుత్వం₹ కార్యక్రమంలో భాగంగా ఎండనక, వాననక ఎమ్మెల్యే గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. మరోవైపు ప్రతిపక్షానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ ఐదేళ్లలో నియోజకవర్గ ప్రజలవైపు కన్నెత్తి చూడలేదు. చంద్రబాబు చేపట్టిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాలు కూడా మొక్కుబడిగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లోనూ అయ్యన్నపాత్రుడు పెద్దగా పాల్గొనలేదు. కుటుంబ సభ్యులు నడిపించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాల్సిన అయ్యన్నపాత్రుడు, ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేయడంతో పాటు అధికారులను తిట్టేందుకే ప్రాధాన్యం ఇచ్చారు తప్ప ప్రజలను పట్టించుకున్నది లేదు.

టీడీపీ చేపట్టిన కార్యక్రమాలు :

బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ
ఫోకస్: సమస్యల కంటే పబ్లిసిటీకి ప్రాధాన్యం
ఫలితం: మొక్కుబడి తంతు
ప్రస్తుత పరిస్థితి : ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో అయ్యన్నపాత్రుడు ఓట్ల కోసం జనంలోకి వస్తున్నారు.


మాకవరపాలెం పెద్దిపాలెంలో నిర్మించిన వీధి రోడ్డు


గొలుగొండ గ్రామంలో వేసిన చేతిపంపు

నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణేష్ పరిష్కరించిన సమస్యలు...

- నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధి లింగాపురం గిరిజన గ్రామం రహదారి వివాదాన్ని పరిష్కరించారు. వరహానదిపై వంతెన ఉన్నప్పటికీ ప్రైవేట్ స్థలంలో నుంచి రోడ్డు వేయాల్సి ఉంది. ఈ సమస్యను పరిష్కరించడంతో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు విఫలమయ్యారు. గిరిజనుల ఇబ్బందులను చూసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్థల యజమానికి నష్ట పరిహారం ఇప్పించి రహదారి సమస్యను పరిష్కరించారు.
- మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 28 వార్డుల్లో సరైన రహదార్లు, డ్రైనేజీ వ్యవస్థ లేక మున్సిపాలిటీ ప్రజలు ఇబ్బందులు పడే వారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యేకు మున్సిపాలిటీ ప్రజలు సమస్య విన్నవించుకున్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రూ.8.50 కోట్లతో 200 సీసీ రోడ్లు నిర్మించి, రహదార్ల సమస్యలను పరిష్కరించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.
- మున్సిపాలిటీలో ప్రత్యామ్నాయ రోడ్డు అవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రూ.6 కోట్ల రూపాయలు మంజూరు చేయించి 70 శాతం పనులు పూర్తి చేశారు. రోడ్డు అందుబాటులోకి రావడంతో వాహనదారులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
- మాకవరపాలెం మండలం, సీతన్న అగ్రహారం గ్రామానికి విద్యుత్ సౌకర్యం లేక గ్రామస్తులు ఎన్నో పడేవారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వారి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే గణేష్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రూ.5 లక్షలతో విద్యుత్ సౌకర్యం కల్పించారు.


మున్సిపాలిటీలో గిరిజన గ్రామం లింగాపురానికి వేసిన అప్రోచ్ రోడ్డు


నాతవరంలో నిర్మించిన డ్రైనేజీ


మాకవరపాలెం మండలం, సీతన్న అగ్రహారం గ్రామానికి వేసిన విద్యుత్ లైన్


నాతవరంలో నిర్మించిన కల్వర్టు

నర్సీపట్నం : నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పన వెనుక ఎమ్మెల్యే గణేష్ కృషి ఎంతో ఉంది. మరోవైపు ప్రతిపక్షంగా ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అయ్యన్నపాత్రుడు, టీడీపీ నాయకులు ప్రేక్షకపాత్ర వహించారు. ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గణేష్, వైఎస్సార్‌సీపీ నేతలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. మరోవైపు ఎన్నికల దృష్టితో టీడీపీ చేపట్టిన బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గంలో మొక్కుబడిగా సాగింది. ఈ కార్యక్రమాల్లో ప్రజా సమస్యలు కంటే అధికారులను, ప్రజాప్రతినిధులను తిట్టేందుకే ఆ పార్టీ నాయకులు ప్రాధాన్యం ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ విషయానికి వస్తే ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు 198 గ్రామాల్లో పర్యటించారు. సుమారుగా 56,198 గడపలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్కో గ్రామ సచివాలయం పరిధిలో రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షల నిధులతో గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలో రూ.11.22 కోట్లతో చేపట్టిన పనులు పూర్తయ్యాయి. ప్రతిపక్ష టీడీపీ నాయకుడు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం మొక్కుబడిగా నిర్వహించి చేతులు దులుపుకొన్నారు. అయ్యన్నపాత్రుడు చేపట్టిన కార్యక్రమాలతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు.

హామీలన్నీ నెరవేర్చాం...ఆశీర్వదించండి


పాయకరావుపేట బృందావనంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మంగవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రామారావు, రాజేష్ ఖన్నా

పాయకరావుపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేర్చారని, మరలా వైఎస్సార్‌సీపీకే అందరూ ఓటు వేసి మద్దతివ్వాలని నాయకులు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని బృందావనంలో పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలిసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ వైఎస్సార్‌సీపీకి ఓట్లు అభ్యర్థించారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులును, ఎంపీగా బూడి ముత్యాలనాయుడుని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు, పంచాయతీ వార్డు సభ్యులు జగతా శ్రీను, తుమ్మలపల్లి సతీష్, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ దోమాడ సుందర్రావు, పార్టీ నాయకులు నెలపర్తి నాగరాజు, కేశనకుర్తి సత్తిబాబు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నానాజీ, ధనిశెట్టి తులసి, వీరబాబు, బొడ్డా శ్రీదేవి, సీతారత్నం పాల్గొన్నారు.

పాయకరావుపేట : ప్రజలకు సంక్షేమ పథకాలు యథాప్రకారం కొనసాగాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను కోరారు. మంగవరం గ్రామంలో సర్పంచ్ వంగలపూడి రామారావు, పీఏసీఎస్ చైర్మన్ దేవవరపు రాజేష్ ఖన్నా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తు, అభ్యర్థుల ఫొటోలతో ఉన్న బ్రోచర్లను ఓటర్లకు అందించారు. మే13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులుని, ఎంపీగా బూడి ముత్యాలనాయుడుని ఎన్నుకోవాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మానేపల్లి సత్యనారాయణ, నాయకులు కోనే పుత్రరావు, నాగభూషణం, రమణారావు, కోనే కృష్ణ, శ్రావణి పాల్గొన్నారు.

మేనిఫెస్టోతో వైఎస్సార్‌సీపీపై ప్రజల్లో మరింత క్రేజ్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గణేష్


తాండవలో ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ విజయానికి ప్రార్థనలు చేస్తున్న పాస్టర్లు


గ్రామాల్లో ఉత్సాహంగా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నాతవరం : వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో విడుదలతో మరింతగా పార్టీపై క్రేజ్ పెరిగిందని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. మండలంలో సోమవారం గంటావారి కొత్తగూడెం, తాండవ మాధవనగరం, ఉలమల్ల తాళ్లపాలెం, వల్సంపేట కొత్త ఎల్లవరం, మర్రిపాలెం, వెన్నలపాలెం, డి.యర్రవరం, జిల్లేడుపూడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు పొందవచ్చని అన్నారు. చంద్రబాబు, అయ్యన్న చెప్పే మాయ మాటలు నమ్మితే జనం మోసపోవడం ఖాయమని అన్నారు. ఇటీవల నాతవరంలో అయ్యన్న తనయుడు చింతకాయల విజయ్ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేశారని, ఆ సమయంలో అధికారులు వెళ్తే పొలంలోంచి పారిపోయారన్నారు. తాండవ నిర్వాసితుల గ్రామమైన మాధవనగం పంచాయతీని వైఎస్సార్‌సీపీ హయాంలోనే అభివృద్ధి చేసి, సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఈ పంచాయతీలో భూముల సాగునీరుపై అసెంబ్లీలో ప్రస్తావించానన్నారు. చంద్రబాబు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలంతా వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పోలింగ్ రోజున ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా బూడి ముత్యాల నాయుడుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీలు పైల సునీల్, మైనం శ్రీనాగ గోపి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు వెంకటరమణ, బూత్ కమిటీ సభ్యుడు పింతే రాజు, మండల పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు చింతల్లి, కొండబాబు, శ్యామల, రమణమ్మ, మాజీ సర్పంచ్ యోగీశ్వరుడు, నాయకులు మిడతాన సుధీర్, ఇట్టంశెట్టి శ్రీను, ఇనపసప్పల పుష్ప, తమరాన సత్యనారాయణ, నూకాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ అంకంరెడ్డి వెంకటరమణ, పామాయిల్ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు పోతురాజు, సర్పింగరావు, మాజీ సర్పంచులు వెంకటరమణ, లాలం లోవ, నాతవరం ఉప సర్పంచ్ అప్పలరాజు, మహిళా మండల శాఖ అధ్యక్షురాలు కామిరెడ్డి లక్ష్మి, సాంబమూర్తి, రాంబాబు, గన్నవరం పీఏసీఎస్ పర్సన్ ఇంఛార్జి వరహాలబాబు పాల్గొన్నారు.

బీజేపీకి మోసా అప్పలరాజు రాజీనామా

పాయకరావుపేట: బీజేపీ మత్స్యకార ఉత్తరాంధ్ర జిల్లాల అధ్యక్షుడు మోసా అప్పలరాజు పార్టీకి, పార్టీ పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీలో మత్స్యకారులకు సరైన న్యాయం జరగకపోవడం, గతంలో వీరికి అన్యాయం చేసిన టీడీపీతో పొత్తు పెట్టుకోవడం, విధి విధానాలు లేని జనసేన పార్టీతో కలవడం వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాజీనామా చేశానన్నారు. రాజీనామా పత్రాన్ని ఏపీ అధ్యక్షురాలికి మెయిల్ ద్వారా పంపించానన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

నర్సీపట్నం : మే 1న పెదబొడ్డేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గబ్బాడ, బలిఘట్టం, రోలుగుంట, కోటవురట్ల, నాతవరం, పాలములవాక, కన్నూరుపాలెం, గొలుగొండ, ఏటిగైరంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు ఈఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పాయకరావుపేటలో సీఎం సభకు ఏర్పాట్ల పరిశీలన


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన బొడ్డేడ ప్రసాద్

పాయకరావుపేట :పాయకరావుపేటలో మే ఒకటో తేదీన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ దృష్ట్యా హెలిప్యాడ్ స్థలాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ సోమవారం పరిశీలించారు. మంగవరం రోడ్డులో గల ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. సూర్యమహల్ సెంటర్‌లో సభా స్థలిని కూడా పరిశీలించారు. అనంతరం ఆయన పార్టీ కార్యాలయంలో నాయకులతో సమావేశమై సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, జిల్లా పార్టీ ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి మహేష్, వైస్ ఎంపీపీ ధనిశెట్టి తిరుమల్లేశ్వరరావు, ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యంపై కేసు


మణిమాల (ఫైల్)

మాకవరపాలెం : వివాహిత అదృశ్యంపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ రామకృష్ణారావు తెలిపారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన ఇళ్ల మణిమాల(20) రెండు రోజులుగా కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల గ్రామాల్లో గాలించినా ఫలితం లేకపోవడంతో భర్త తాతాజీ సోమవారం ఫిర్యాదు చేశాడు.

నేతన్నల మద్దతు జగనన్నకే


నక్కపల్లి చేనేత కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నక్కపల్లి : నేతన్నల మద్దత్తు జగనన్నకే ఉంటుందని, పలువురు చేనేత కార్మికులు తెలిపారు. సోమవారం నక్కపల్లి చేనేత కాలనీలో ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ తదితరులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నేత కార్మికులు ఎల్లేటి సత్తిబాబు, బంగార్రాజు, మాడెం అప్పలరాజు మాట్లాడుతూ చితికిపోయిన నేతన్నలను ఆదుకున్న ఘనత జగనన్నదేనన్నారు. కులవృత్తికి దూరమై కూలి పనులకు వెళ్తున్న నేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం ద్వారా కులవృత్తికి జీవం పోశారన్నారు. ప్రతి నెలా 2వేల రూపాయల చొప్పున ఏడాదికి రూ.24 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. ఈ ఐదేళ్లలో మగ్గం కలిగిన ప్రతి నేతన్న రూ.1.20 లక్షలు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందారన్నారు. ఈ పథకాన్ని మరో ఐదేళ్లు పొడిగిస్తానని మేనిఫెస్టోలో ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు.

నర్సీపట్నం అసెంబ్లీ బరిలో 8 మంది అభ్యర్థులు

నర్సీపట్నం : నర్సీపట్నం అసెంబ్లీ బరిలో ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. అసెంబ్లీ స్థానానికి 10 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా స్క్రూట్నీలో ఇద్దరు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారు. సోమవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో పోటీలో ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం తెలిపారు.

అభ్యర్థి	పార్టీ	గుర్తు
పెట్ల ఉమాశంకర్ గణేష్	వైఎస్సార్‌సీపీ	ఫ్యాన్
చింతకాయల అయ్యన్నపాత్రుడు	టీడీపీ	సైకిల్
బొట్టా నాగరాజు	బహుజన సమాజ్ పార్టీ	ఏనుగు
రుత్తల శ్రీరామ్మూర్తి	కాంగ్రెస్ పార్టీ	హస్తం
జోగా చంద్రమౌళి	భారత చైతన్య యువజన పార్టీ	గన్ కిసాన్
నేతల నాగేశ్వరరావు	జైభీమ్ రావు భారత్ పార్టీ	కోటు
పైల సూర్య గణేష్	స్వతంత్ర	ఎలక్ట్రికల్ స్తంభం
బయపురెడ్డి భద్రాచలం	స్వతంత్ర	చెప్పులు

వాడవాడలా కంబాల జోగులు ప్రచార హోరు


లక్ష్మీపతిరాజుపేటలో దివ్యాంగురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ఎస్.రాయవరం : మేజర్ గ్రామ పంచాయతీ తిమ్మాపురం, గుడివాడ, గుర్రాజుపేట, పెదఉప్పలం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి కంబాల జోగులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకి వెళ్లి ఫ్యానుగుర్తుకి ఓటువేయాలని అభ్యర్థించారు. ఇంటింటికీ వెళ్లి లేవలేని వృద్ధులకు సైతం అర్థమయ్యేలా వారి పక్కన కూర్చుని అమ్మా జగన్‌బాబు గెలవాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని చెప్పి ముందుకు సాగారు. దివ్యాంగుల వద్దకు వెళ్లి ఓటు అడిగి ఫ్యాను గుర్తుకు వేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందు, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్, సర్పంచ్‌లు దూళి శ్రీనుబాబు, కర్రి సత్యనారాయణ, కోశెట్టి వెంకటరమణ, మల్లే లోవరాజు, పాలపర్తి పాపారావు, వైస్ ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, ఎంపీటీసీలు కేసుబోయిన వెంకటలక్ష్మి, బొండా దివాణం, బాలం సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, మధువర్మ, దాట్ల రామరాజు, కొర్ని రాజా రమేష్, శిగటాపు జోగిరాజు, గుర్రం నానాజీ, బొండా శ్రీనివాసరావు, మందగుదుల వెంకటరమణ, గంగబాబు, కోరా జగదీష్, కోరెడ్డి సుబ్బారావు, గరగా శ్రీనివాసరావు, మండల యువత అధ్యక్షుడు నల్లపరాజు వెంకటరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దేపల్లి బొజ్జన్న పాల్గొన్నారు.

పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా బాబి


దనిశెట్టిబాబి

పాయకరావుపేట : వైఎస్సార్‌సీపీ పాయకరావుపేట పట్టణ శాఖ అధ్యక్షుడిగా మహేష్ సత్య అప్పల నరసింహం(బాబి) నియమితులయ్యారు. పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ప్రకటన విడుదల చేసింది. తన నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు, ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, దనిశెట్టి బాబూరావులకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నట్టు బాబి తెలిపారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నర్సీపట్నం డివిజన్:
నర్సీపట్నం, పాయకరావుపేట : 9010234557
చోడవరం : 9010210265
మాడుగుల : 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com